# పెళ్ళికుమారుని ఔదార్యం ::

రచన:
శ్రీ అ. కొండలరావు

బావగారూ! మీరు లక్ష చెప్పండి. ఎన్నివిధాలైన చెప్పండి నేను మీమాట వినదల్చుకోలేదు. నేను నిర్మొహమాట మనిషిని. అంచేత మీరు మరోలా అనుకోనేరు! మా శేఖరానికి యెన్నో వేలు పోసి చదువు చెప్పించాను. ఆ డబ్బంతా రాకపోయినా అందులో సగమైనా కట్నం క్రింద రాకపోతే ఎందుకీతాపత్రయం!

"అమ్మమ్మ, మీరలా అనకూడదు. పిల్లను చూస్తే మీరిలా అనరు. అందానికి అందం, వినయానికి-వినయం ఎన్ని మంచి లక్షణా లుండాలో అన్నీ ఆమెలో వున్నాయ్.

"కట్నం లేకపోతే యెందుకండీ యివన్నీను! అందం కొరుక్కుతింటామా? యీపాటి లక్షణాలు అంద రాడ పిల్లలకూ వుంటాయ్."

"నాస్థితి మీకు తెల్సుగా! ఆ పిల్లకు చిన్ననాడే తల్లిదండ్రులు పోయారు. ఆపాటు మేనమామను నేనున్నాను కాబట్టి యింతవరకు పెంచి పెద్దదాణ్ణి చేసాను. ఒక పెంకుటిల్లు 50 రూ, గుమాస్తా వుద్యోగం మినహాయిస్తే మరి నాకు ఆస్తేమీ లేదు. ఉంటే మహరాజులా మీరడిగినంత కట్నం యివ్వనూ!"

"ఐతే మీరు మరో సంబంధం ఎక్కడైనా చూసుకోండి. మామీద ఆశపెట్టుకోవద్దు."

"ఇంతేనా? పోనీ కొంతవరకైనా రేటు తగ్గించరూ! ఇంటిమీద అప్పుచేసి తెస్తాను. ఎలాగైనా మీతో సంబంధం చేసుకోవాలని మహ వుబలాట పడ్తున్నాను. ఆఖరుమాట శలవివ్వండి."

"చెప్పాను కదండీ! పెళ్ళికొడుక్కి 5 వేలు, ఓ రిస్టువాచి, ఓ రేడియో, ఒక హిందూ సైకిలు కట్నం క్రింద ముట్టచెప్పాలి. తర్వాత ఆడపడుచు కట్నంక్రింద వెయ్యి నూటపదహార్లు. రానూపోనూ, సమస్తం ఆయేఖర్చులన్నీ ఆడపెళ్ళివారే భరించాలి" అంటూ రాఘవయ్య పొడుం పట్టు సీల్చుకుందుకి వుపక్రమించాడు. శేషయ్య ఆ జాబితా వర్ణన విని ఒక నిట్టూర్పు విడిచాడు. కళా కాంతీ లేని ముఖంతో లేచి నిలబడ్డాడు.

"వెళ్ళొస్తానండీ!" అని అన్నాడు.

"మంచిది" పొడుం పట్టు ముక్కులోకి యెక్కిస్తూ అన్నాడు రావయ్య. శేషయ్య బరువైన హృదయంతో అచ్చటినుండి నిష్క్రమించాడు.

"మామయ్యా! నేను పాపిష్టిదాన్ని. నీకు చాలా కష్టం కలిగిస్తున్నాను. నాగురించి యెంతశ్రమ పడ్తున్నావ్! ఐనవారూ, కానివారూ, అందరిచేత మాటలు పడ్తున్నావ్! ఛీ! నిర్భాగ్యురాలను. తల్లీ దండ్రీ పోయిన పప్పుడే నేనూ పోతే బాగుండును."

అంటూ సరోజ దుఃఖిస్తుండగ శేషయ్య ఆమెకళ్ళను తన పంచెతో ఒత్తుతూ అన్నాడిలా.

(తరువాయి 23 వ పేజీలో)

మీ ఆభరణాలను

జ్యోతి, సన్‌బ్రైట్, & అపొలో స్టార్



వజ్రములతోనే అలంకరించండి.

వివరములకు

కె. అలగి మనవాలన్ శెట్టి

తపాలు పెట్టె నెం: 411. ::: తిరుచిరాపల్లి-8.

(13 వ పేజీ తరువాయి)

"తప్పమ్మా, సరూ! యిటువంటిమాటలు నువ్వనొచ్చునా? ఎవరి అదృష్టం యెలావుంటుందో చెప్పగలమా? భగవంతుడు లేడూ! నువ్వు ధైర్యంతో కళకళలాడ్తూ లక్ష్మీదేవిలా వుండమ్మా. ఎలాగైనా ప్రయత్నించి నిన్ను త్వరలో పెండ్లి కావిస్తాను.' అంటు శేషయ్య సరోజను ఓదారుస్తున్న సమయంలో ఓ యువకుడు అక్కడికొచ్చేడు అతణ్ణి చూడగానే వారిద్దరూ తెల్లబోయారు.

ఆ యువకుడు సరోజవైపు ఒకసారిచూసి నిండుగా ఊపిరిపీల్చి శేషయ్యవైపు చూసి 'నమస్కారమండీ, శేషయ్యగారూ! నేను మీకోసమే వచ్చాను.' అంటూ నమస్కారం చేయగ శేషయ్య అతణ్ణికూర్చోమన్నాడు. ఆ యువకుడు కూర్చుంటూ' మీ మంచితనం అంతావిని మిమ్మల్ని చూద్దామని వచ్చాను. మీ సహాయం నాకు కావాలి.' అని అన్నాడు.

'నా సహాయమా! నేను పేదవాణ్ని. మీకు నేను యెట్లా సాయపడగలను?' ఆశ్చర్యపోతూ అన్నాడు శేషయ్య.

'అబ్బే, డబ్బూ దస్కమూ కాదులెండి, మీ సరోజను నాకిచ్చి పెళ్ళిచెయ్యడమే నేను మిమ్మల్ని కోరేది. అందుకే యిలావచ్చేను. నా మాటకాదనరనే నమ్మకంతో ధైర్యంచేసి అడిగాను. యిలా చొరవచేసి అడిగినందుకు నన్ను క్షమించండి నాయోగ్యతలో అన్నీ విచారించే చేద్దురుగాని తొందరలేదు నాకు మీ సరోజను యివ్వడానికి యిష్టమో కాదో చెప్పండి' అంటూ అతడు సరోజవైపు చిన్నగవ్వుతో చూడగ ఆమెకూడ మందహాసంతో అతనివైపు చూసి తలదించుకుంది. ఆ యిద్దరివైఖరీచూసి శేషయ్యమరీ ఆశ్చర్యపోయాడు అతడు ఆ యువకునితో

'మా సరోజను యింతకు ముందే యెరుగుదువా యేమిటి బాబూ! పరిచయస్తులవలె మీ యిద్దరూ ప్రవర్తిస్తున్నారు. నువ్వేం చేస్తున్నావు నాయనా?' అని అన్నాడు శేషయ్య కొంచెం తేలికపడ్డ మనస్సుతో.

'అబ్బే! మీ సరోజను మిమ్మల్ని యెప్పుడూ చూడనేలేదండీ! నా స్వభావమే అంత ఇవాలే మిమ్మల్ని చూసాను మాయింటిదగ్గర! మీతో లేవచ్చి యిల్లుచూసిది ముగ్ధుణయ్యాడు. ఏదియేమైనా మీ సరోజను తప్పక పెండ్లిచేసుకొంటాను. మీ రంగీకరిస్తే!'

'అంగీకారానికేముంది నాయనా! నీ వంటి సహృదయ యువకులు ముందుకొచ్చి అడుగువేస్తే యీ భారత దేశంలో వివాహ సమస్యలో నూతన శకం ప్రారంభమవదూ! ఎందరుబీదలు సంతోషించెదరూ! ఎంతమంది కన్యలు పవిత్ర వైవాహిక సౌఖ్యానంద తరంగాలలో తేలియాడరూ! నీ మీద పూర్తిగా నాకు నమ్మకముంది. మా సరోజను యెలాగైనా వుద్ధరిస్తావని, కాని నీ తల్లి దండ్రులూ. నీ చదువూ, వుద్యోగం వాటిగురించీకూడ చెప్తే విని ఆనందంతో నిట్టూరుస్తారు. ఇన్నాళ్ళకు మా సరోజ పెళ్ళి దివ్యంగా జరుగుతుంది కదా అని మురిసిపోతా. చెప్పునాయనా! నీ సమాచారమంతా! అంటూ శేషయ్య ఆదుర్దాగ ఆ యువకునివైపు చూసేడు.

'నా పేరు శేఖర్ అని అంటారు. మా తండ్రిగారు రాఘవయ్య పేరుపొందిన లాయర్. నేను M.B.B.S, డాక్టరు పరీక్షకు మొన్ననే వెళ్లాను. ఈ రోజు మీరు మా యింటికి రావడం మా నాన్నగారితో మాట్లాడ్డం మొదలైన భోగట్టా అంతా పక్క గదిలోంచి వింటూ వచ్చాను. మా నాన్నగారి లోభత్వము, నిర్దాక్షిణ్యత, మీయొక్క అమాయకమైన ముఖము. దీని పరిస్థితి చూసి మీ సరోజను యెలాగైనా పెళ్ళాడ నిశ్చయించాను. మీ మాటలవల్ల సరోజ అందగత్తె అనికూడా తెల్సుకొన్నాను. మీ వెనకేవచ్చి సరోజ సహజంగా యెట్లా వుంటుందో చూద్దామని వచ్చాను. సరోజ నాకు నచ్చింది. మీకూ, ఆమెకూ, నచ్చిందో లేదో చెప్పండి. తర్వాత సంగతి నేను చూసుకుంటాను.

శేషయ్య ఆనందంతో తన అంగీకారమును తెలియజేసాడు. సరోజ క్రీగంటి చూపుతో శేఖర్ వైపు 'తనకు యిష్టమే' అన్నట్లు చూసి వెళ్ళిపోయింది లోపలకు.

శేఖర్ శేషయ్య చెవిలో యేదో చెప్పాడు. అతడు దానికి సమ్మతించాడు. శేషయ్య శేఖర్ కు కాఫీ తెమ్మని సరోజతో చెప్పి లోనికి వెళ్ళాడు.

సరోజ వయ్యారంగ కాఫీ పట్టుకొచ్చి శేఖర్ కు అందించింది. శేఖర్ తన చేత్తో ఆ గ్లాసును పట్టుకున్నాడు;

ఇద్దరి వేళ్ళూ అంటుకున్నాయి. శేఖర్ ఆమె ముఖంలో తన ముఖం చేర్చి ఆ కాఫీ త్రాగేసి ఆమె చేతిని చటుక్కున పట్టుకొని తన దగ్గరకు లాక్కున్నాడు.

సరోజకు అతని స్పర్శతో యేదో మైకం కల్గినట్టయింది. ఏమీ విచారించలేదు. శేఖర్ ఆమెను ఎదురుగా తన హృదయానికి హత్తుకొని ముద్దుపెట్టుకున్నాడు.

సరోజ తన చేతుల్తో శేఖర్‌ని పెనవేసుకొని తనివి దీర అతని అధరములను ముద్దు పెట్టుకుంది. శేఖర్ ఆ ఉద్రేకానికి తట్టుకోలేక సరోజను అక్కడే వున్న పక్కమీదకు లాక్కుపోయి పడుకోబెట్టాడు. శేషయ్య వచ్చేలోపున వారిద్దరూ తమ పని పూర్తి చేసుకొని ఏమీ యెరగనట్టు వేరే వేరే కూర్చొని వున్నారు.

వస్తానండీ శేషయ్యగారూ! నేను చెప్పినట్టు చేస్తే సరోజ పెళ్ళి లక్షణంగ జరిగితీరుతుంది.' అంటూ సరోజ వైపు చిరునవ్వుతో చూసి శేఖర్ తన యింటికి వెళ్ళిపోయాడు. శేషయ్య ఆనాటినుంచే పెళ్ళి ప్రయత్నాలకు ప్రారంభించాడు. పెండ్లి పీటలమీద సగం డబ్బు ముందుగా యిచ్చి తర్వాత తక్కిన సొమ్ము చెల్లించడానికి తక్కిన లాంఛనాలన్నీ జరిపించడానికిన్నీ నిర్ణయమైంది. రేపే పెండ్లనగా శేఖర్ రిస్టువాచీ, రేడియో, సైకిలు, ఏ స్నేహితుల్నో అడిగి శేషయ్యకిచ్చాడు.

ఆ రోజు శేషయ్య యిల్లు పెండ్లివారితోను ముచ్చటగా అలంకరింపబడ్డ పెండ్లి పందిరిలోను కళకళలాడ్తూ వుంది.

ఆ రాత్రి 8 గంటలకే ముహూర్తం. పెళ్ళిపీటల మీద శేఖర్ సరోజలు కూర్చొని వున్నారు. బంధువులు, స్నేహితులు యింకా తదితరులు ఆ పందిరిని అలంకరించారు. సన్నాయి మేళం మహా పసందుగ వినిపిస్తూ వుంది. మరొక వైపు నెల్లూరునుంచి సానిమేళం వచ్చి చక్కగ నవరసాలూ ఒలకబోస్తూ ఆటలతో, పాటలతో ఖుషీ కలిగిస్తున్నారు. పేరొందిన బ్రాహ్మణోత్తములు మహా గట్టిగా మంత్రాలు వల్లిస్తున్నారు. అందరూ సంతోషంతో కళకళలాడ్తూ వున్నారు. కాని శేషయ్య మాత్రం యెందుచేతనో దిగులుగా వున్నాడు.

మంగళసూత్రధారణ సమయం వచ్చింది. బ్రాహ్మణులు మంత్రాలు చదివి అందరిచేత మంగళసూత్రములను తాకించి వాటిని శేఖర్ చేతికిచ్చారు.

అతడు వాటిని పట్టుకుని సరోజ మెళ్ళో కట్టడానికి ముందుకు వెళ్ళాడు.

'ఆగు, ముందుగా అనుకున్న కట్నం చెల్లించనీ తరువాత కట్టుదువుగాని' అని రాఘవయ్య కేక వెయ్యగానే శేఖర్ అలాగే నిల్చుండి పోయాడు.

'బావగారూ! ఈ శుభ సమయంలో విఘ్నం కానీయకండి. నన్ను అల్లరిపాలు చెయ్యకండి. రేపు తెల్లారేసరికి మీకు కట్నం అందజేస్తాను. ఇప్పటికి కానిచ్చేయండి.' అంటూ శేషయ్య రాఘవయ్యగారి చేతులు పట్టుకొని బ్రతిమాలేడు. అతడు కట్నం ముందుగానే చెల్లించాలంటూ మూర్ఖపు పట్టు పట్టేడు. శేషయ్య కాళ్లావేళ్ళా పడినా లాభంలేక పోయేసరికి యేమీ చేయలేక తలొంచుకుని వున్నాడు.

'ఏంరా! మొద్దులా అక్కడే నిలబడి వున్నావేం?

మీ ఆభరణాలను



జ్యోతి, సన్‌బ్రైట్, & అపోలో స్టార్

వజ్రములతోనే అలంకరించండి.

వివరములకు

కె. అలగిమనవాలన్ శెట్టి

తపాలు పెట్టె నెం : 411. ::: తిరుచిరాపల్లి-8.

త్వరగా రా మనింటికి పోదాం! కట్నం చెల్లించకనే తాళి కడ్డువుగాని.' అంటూ రాఘవయ్య మళ్ళీ గర్జించాడు. శేషయ్య దీనంగా శేఖర్ వైపు చూసాడు. శేఖర్ తాను చెప్పినట్టుగ శేషయ్య చేయనందుకు అతగాడి వైపు తీక్ష్ణంగా చూసేడు.

'శేఖర్ బాబూ! నామాటయందు విశ్వాసం ఉంచుతావా? నీ సలహా ప్రకారం కనకయ్య శెట్టిని యింటిమీద మూడు వేలు అడిగాను. ఇస్తానన్నాడు. తీరా నేను వెళ్ళేసరికి అర్జంటు కేసుమీద అతను పైవూరువెళ్ళిపోయాడు. చాలా మందిని అడిగిచూసాను. ఎవరూ అంత తొందర్లో యివ్వలేం అన్నారు. ఏం చేసేది? లఘ్నం కూడ దగ్గరపడింది. నా మాట నమ్మి తప్పక రేపటి దినం అందజేస్తా' అంటూ చెమ్మగిల్లిన కళ్ళతో శేషయ్య శేఖర్‌ని బ్రతిమాలేడు. శేఖర్ తటపటాయిస్తున్నాడు. తిరిగీ తండ్రిగారి కేకలు విన్పిస్తూనే వున్నాయ్.

'నామాట విన్నావా సరే సరి. లేకపోతే నా గుమ్మం కూడ త్రొక్కనీను. వేగంగ కదిలి రావేం?'

శేఖర్ అక్కణ్నుంచి కదలబోయేసరికి సరోజ అతని రెండు కాలూ పట్టుకుని తలపెట్టి వెక్కి వెక్కి జాలిగా యేడుస్తూ వుంది. ఆమె కన్నీళ్లు తన పాదాలను కడిగివేస్తున్నాయి. పందిరి అంతా నిశ్శబ్దం వహించింది. కొందరిటూ, కొందరటు వారిదిన్నీ తప్పంటూ గుసగుసలాడుకుంటూ వున్నారు.

ఆమె స్థితి గమనించిన శేఖర్ హృదయం ద్రవీభవించింది. 'సరూ! నీచమైన డబ్బుకి కక్కుర్తిపడే తండ్రికి లొంగి పవిత్రమైన నీ జీవితం ధ్వంసం చేసే కసాయివాణ్ననుకున్నావా? తలెత్తి కండ్లు తుడుచుకో' అంటూ తిరిగి మంగళ సూత్రాన్ని పట్టుకున్నాడు. బాజాబజంత్రీలు తిరిగి మ్రోగసాగేయి. బ్రాహ్మణులు మంత్రాలు ఉచ్ఛస్వరంతో వల్లె వేస్తున్నారు.

శేఖర్ ముందుకి వెళ్ళి మంగళం సూత్రం ఆమె మెడలో వేసి మూడు ముళ్లూ బిగించే సేడు తొందరగా ఆపు చేద్దామని వచ్చిన రాఘవయ్య శేఖర్ సాహసానికి తెల్లబోయి నిల్చున్నాడు. శేషయ్య బరువుగా శ్వాసం పీల్చాడు, వధూవరులు ఒకర్నొకర్ని ముసి ముసి నవ్వులతో చూసుకున్నారు. పందిరి మళ్ళీ నవ్వు శోభతో సందడిగ విరాజిల్లుతూ వుంది—

సమాప్తం


SPECIAL CONCESSION

5 సంవత్సరములు గ్యారంటి. 15 దినములు మాత్రమే.

ఆర్డరుతో, సిగరెట్ లైటర్, పౌంటెన్ పెన్ ఉచితను.



జర్మన్ అలారం (రేడియో ఉన్నది) రూ 15/=.

మంచి క్వాలటి రూ 18/=.







ప్యాకెట్ వాచ్ (రేడియో డయిల్స)రూ 14/= వాటర్ ప్రూఫ్ సైజు, 15 జూయెల్స 38/= 17 జూయెల్స రూ 40/=. 21జూయెల్స రూ 60/=.

రోల్డ్ గోల్డు సైజు 5 జూయెల్స రూ 22/=. 15 జూయెల్స రూ 30/=. 17 జూయెల్స రూ 38/=,

రోల్డ్ గోల్డుసైజు 5 జూయెల్స రూ 35/=. 15 జూయెల్స రూ 38/=. 17 బెస్ట్‌జూయెల్స రూ 40/=.

5 రూ అడ్వాన్సుతో ఆర్డరుతో పంపవలెను.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో.

Correspondence in English.

**CALCUTTA WATCH CO (Sec 226).**
**Post.Box No- 12203 Calcutta 5.**